రేయింబవళ్లూ వెలుగులు

- వీధిలైట్లు ఆఫ్ చేయని సిబ్బంది
- పంచాయతీపై బిల్లుల భారం

సంగెం : మండల కేంద్రంలో రేయింబవళ్లూ విద్యుత్ వెలుగులే.. అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం ప్రకారం విద్యుత్ స్విచ్ఛ్‌లు ఆన్, ఆఫ్ చేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీపై భారం పడుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు మొత్తం 434 స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ప్రధాన కూడళ్లలో, వాడల్లోని విద్యుత్ దీపాలను రోజూ సాయంత్రం వేళ వేయడం, ఉదయం ఆఫ్ చేయడం పంచాయతీ సిబ్బంది బాధ్యత. పర్యవేక్షించాల్సిన బాధ్యత పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులపై ఉంది. కాగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లోని యూనియన్ బ్యాంక్ సమీపంలో, పంచాయతీ కార్యాలయం ఎదుట వాటర్ ట్యాంకు వద్ద, పోలీస్‌స్టేషన్ వద్ద స్తంభాలపై రెండు చొప్పున స్తంభాలపై ఏర్పాటు చేసిన విదుత్ దీపాలు కొద్ది రోజులుగా రాత్రింబవళ్లూ వెలుగుతున్నాయి. అన్ని వాడల్లోనూ ఇదే పరిస్థితి నెలకొందని ప్రజలు తెలిపారు. గ్రామ పంచాయతీలు సైతం విద్యుత్ వినియోగం మేరకు బిల్లులు చెల్లించాల్సిందేనన్న విషయం జగమెరిగిన సత్యం. వందల సంఖ్యలో విద్యుత్ లైట్లు రాత్రింబవళ్లు వెలిగితే పంచాయతీపై భారీగా భారం పడడం ఖాయం. కాగా ఆన్, ఆఫ్ చేసే స్విచ్ఛ్‌లు పని చేయడం లేదా లేక సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారా.? అంటూ స్థానికులు బహిరంగంగానే మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు, సిబ్బంది స్పందించి పగటి వేళల్లో విద్యుత్ దీపాలు ఆఫ్ చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


వాటర్ ట్యాంకు వద్ద వెలుగుతున్న వీధిలైట్లు


పోలీస్‌స్టేషన్ సమీపంలో..

స్విచ్ఛ్‌లు ఉన్నాయి..

మండల కేంద్రంలో విద్యుత్ లైట్లు ఆన్, ఆఫ్ చేయడానికి స్విచ్ఛ్‌లు ఉన్నాయి. సిబ్బంది మర్చిపోయి ఉండవచ్చు. పరిశీలిస్తాం. సిబ్బందితో సమీక్షించి వేళలను బట్టి విద్యుత్ లైట్లు ఆన్, ఆఫ్ చేసేలా ఆదేశిస్తాం. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. పంచాయతీపై విద్యుత్ భారం పడకుండా చూస్తాం.

- రవీందర్, పంచాయతీ కార్యదర్శి

రాజకీయాల్లో యువజనుల పాత్ర కీలకం

- పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

గీసుకొండ : రాజకీయాల్లో యువజనుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ నేత, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. తన నివాసంలో గురువారం నిర్వహించిన గీసుకొండ, సంగెం, ఖిలా వరంగల్ మండలాలకు చెందిన సోషల్ మీడియా, పార్టీ యువజన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, తదితర అనేక హామీలు గుప్పించి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక విస్మరించిందని విమర్శించారు. సోషల్ మీడియా ప్రతినిధులు, యువజన నాయకులు కాంగ్రెస్ అనుసరిస్తున్న తప్పుడు విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. క్రియాశీల రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. సమావేశంలో నాయకులు యార బాలకృష్ణ, సిరిసె శ్రీకాంత్, కోట ప్రమోద్, అజహర్, లెనిన్, అన్వేశ్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

అర్హులందరికీ నట్టల నివారణ మందులు

- పీహెచ్‌సీ వైద్యురాలు సరోజ

చెన్నారావుపేట : అర్హులందరికీ నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యురాలు సరోజ కోరారు. జాతీయ నట్టల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులకు గురువారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 1 నుంచి 19 ఏళ్ల వరకు వయస్సున్న బాలలందరికీ అల్బెండాజోల్ మాత్రలు అందించాలని చెప్పారు. నట్టల వల్ల ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తలేమి, తదితర సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పిల్లల ఎదుగుదల మీద దుష్ప్రభావం పడుతుందని వివరించారు. రెండేళ్ల వరకు వయస్సున్న చిన్నారులకు సగం మాత్ర మాత్రమే వేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ సరళ, సీహెచ్ఓ భద్రయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రాధ, పారిజాతం, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ సరోజ

క్లుప్తంగా

బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా నర్సింహరాములు



నర్సంపేట : బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా పట్టణానికి చెందిన వడ్డేపల్లి నర్సింహరాములు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా నర్సింహరాములును పట్టణంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి గురువారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడరు. నర్సింహరాములు పార్టీలో సుమారు 30 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. పార్టీకి, ప్రజలకు నర్సింహరాములు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు పదవి కట్టబెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షులు రాధారపు అశోక్, నాయిని అశోక్, నాయకులు మనీశ్ గౌడ్, పాదిల్ల రాంచందర్, జుర్రు రాజుయాదవ్, సూత్రపు సరిత, తదితరులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక



నెక్కొండ : మండల కేంద్రంలో లక్ష్మి నర్సింహ తాపీ వర్కర్స్ (భవన నిర్మాణ కార్మిక) సంఘం మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొలుత నిర్వహించిన సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు సంగని రాజు మాట్లాడారు. తాపీ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం పని చేస్తోందన్నారు. అనంతరం కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా మార్త మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా రామంచ శ్రీనివాస్, కోశాధికారిగా కందిక వెంకన్న, సహాయ కార్యదర్శిగా మహ్మద్ యాకూబ్ ఎన్నికయ్యారు. సమావేశంలో నాయకులు మార్త లక్ష్మణ్, మంద సురేశ్, వద్దూరి కుమార్, మహ్మద్ జమాల్, ఎలికట్టె వెంకటేశ్వర్లు, కొంగరి వేణు, సింగం ఐలయ్య, గిరిబాబు, లక్ష్మయ్య, ఎల్లస్వామి, జయరాం, రవీందర్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

'తప్పుల తడకగా కులగణన'

వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని స్థానిక బీసీ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అగ్రకులాల రిజర్వేషన్లను కాపాడుకునేలా ఓసీ జనాభా పెంచారని ఆరోపించారు. బీసీలకు తీరని అన్యాయం చేసినా బీసీ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు స్పందించపోగా పారదర్శకంగా జరిగిందని ప్రకటించడం సరికాదన్నారు. కులగణన రిపోర్టులో దిద్దుబాటు చర్యలు చేపట్టకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో ఐక్య వేదిక సభ్యులు పూజారి రాజు, ఆరెల్లి నాగార్జున్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట : పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేస్తూ పరిష్కార దిశగా పోరాటాలు నిర్మిస్తూ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమ్య, నందిని, రజిత, అమల, అఖిల, రమేశ్, నరేశ్, రవి, రాజు, ఎల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన పాకాల శ్రీధర్‌కు అతడి తల్లి ఇటీవల మృతి చెందిన క్రమంలో అతడి పదో తరగతి నాటి మిత్రులు గురువారం రూ.15,500 సాయం అందజేశారు. తొలుత శ్రీధర్ తల్లి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీధర్ స్నేహితులు ముల్క సత్యనారాయణ, బోడకుంట్ల ప్రభాకర్, మార్గం రాజు, కాంధారి శంకర్‌రావు, తొగటి లింగరాజు, తాటికొండ సురేశ్, వంగ శ్రీనివాస్, సింగారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరపల్లిలో..

రాయపర్తి : మండలంలోని వెంకటేశ్వరపల్లికి చెందిన గూబ వెంకటేశ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి లక్ష్మీగణపతి యూత్ సభ్యులు రూ.17 వేల సాయం అందజేశారు. తొలుత వెంకటేశ్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, మాజీ సర్పంచ్ నలమాస సారయ్య, గూబ అశోక్, బొమ్మెర అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే హక్కుల సద్వినియోగం

- బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ విజయ్‌కుమార్

ఖానాపురం : అవగాహన పెంచుకోవడం ద్వారానే హక్కులను సద్వినియోగం చేసుకోగలరని బీసీ స్టడీ సర్కిల్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎర్ర విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఐనపల్లి ఎంజేపీ స్కూల్‌లో బాలల హక్కులపై గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. నచ్చిన రంగాలను ఎంచుకుంటే మెరుగైన ఫలితాలు రావడం సులువన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు ఆకులపెల్లి మధు మాట్లాడుతూ సమాజంలో స్వేచ్ఛగా జీవించే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందని చెప్పారు. తమ హక్కులకు భంగం కలిగినట్లు భావిస్తే విద్యార్థులు 1098 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అడ్వకేట్ బానోతు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



రాయపర్తి : మండలంలోని జింకురాంతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గుగులోతు యాకూబ్‌నాయక్ కాంగ్రెస్‌లో చేరారు. ఆ పార్టీ కార్యాలయంలో యాకూబ్‌నాయక్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి గురువారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం హామ్యానాయక్, రవీందర్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి చేరినట్టు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, నాయకులు కందికట్ల రాజయ్య, ఐరెడ్డి ఎల్లారెడ్డి, మాలోతు సీతారాం, దేదావత్ రామ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదిపై పోలీసుల దాడి సరికాదు

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి

నర్సంపేట రూరల్ : ప్రముఖ న్యాయవాది గంధం శివపై పోలీసులు దాడి చేయడం సరికాదని నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి అన్నారు. ఈ మేరకు అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో కోర్టు ఆవరణలో న్యాయవాదులు గురువారం కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. శివపై పోలీసులు అకారణంగా దాడి చేశారని చెప్పారు. దాడి చేసిన పోలీసులపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి శిలువేరు కిరణ్‌కుమార్, ఏజీపీ కోడిదెల సంజయ్ కుమార్, న్యాయవాదులు తండా సారంగపాణి, తొగరు చెన్నారెడ్డి, దొంతి సాంబయ్య, మోటూరి రవి, ఠాకూర్ సునీత, అంబటి రాజ్‌కుమార్, జన్ను మహేందర్, కంసాని అశోక్, నాగుల రమేశ్, కందకట్ల వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న రవి, న్యాయవాదులు

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

- బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యువరాజు

నల్లబెల్లి : ఉద్యమాలతోనే వీఓఏల సమస్యలు పరిష్కారమవుతాయని బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ సమైఖ్యల్లో మూడు నెలలకోసారి రెన్యూవల్ విధానం, పని ఒత్తిడి, ఉద్యోగ భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో వీఓఏలు సతమతమవుతున్నారని చెప్పారు. రెన్యూవల్ విధానాన్ని రద్దు చేయడంతోపాటు వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, 60 ఏళ్లు నిండిన వీఓఏలకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం బాధ్యులు పోలదాసరి రమేశ్, కరుణ, ఏకాంబరం, ప్రసాద్, మమత, మహిపాల్, మంజుల, అనసూయ, అంజలి, ఉమ, సంపత్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న యువరాజు

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

నెక్కొండ : మండల కేంద్రంలోని ఓ కిరాణా షాపులో రూ.13,800 విలువైన గుట్కా ప్యాకెట్లను పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. గుట్కా ప్యాకెట్లు నిల్వ చేసినట్టు సమాచారం అందడంతో కిరాణం షాపులో దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సదరు కిరాణం షాపు యజమానిపై కేసు నమోదు చేశామన్నారు.

చట్టాలు మహిళలకు రక్షణ కవచాలు

- హైకోర్టు న్యాయవాది సత్యనారాయణ

గీసుకొండ : చట్టాలను మహిళలకు రక్షణ కవచాలని హైకోర్టు న్యాయవాది యేకుల సత్యనారాయణ తెలిపారు. మండలంలోని గంగదేవిపల్లిలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా సహాయతా కమిటీలకు గురువారం ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. చట్టాలపై అవగాహన పెంచుకుని చైతన్యవంతం కావాలని తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించుకునేలా చట్టాలు అవకాశం కల్పిస్తున్నాయని వివరించారు. న్యాయస్థానాలు మహిళలకు ఉచితంగా సేవలు అందిస్తున్నాయని చెప్పారు. చట్టాల వినియోగంపై మహిళలను చైతన్యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్వోదయ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, సభ్యులు అక్తర్, సఖి కేస్ వర్కర్ తిరుమల, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

'మండలంలోనే కొనసాగించాలి'

చెన్నారావుపేట : పాత ముగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలోనే కొనసాగించాలని ఆ గ్రామ నాయకులు సుంకరి సాంబయ్య, బండారి సత్యం, మేకల సదానందం, పోలెపల్లి భిక్షపతి కోరారు. ఈ మేరకు వారు నర్సంపేట ఆర్డీఓ ఉమారాణికి, ఎంపీడీఓకు గురువారం వినతిపత్రం అందజేశారు. గతంలో నర్సంపేట మండలంలో కలిపగా ప్రజలు భారీగా నష్టపోయారని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గురిజాల ఎంపీటీసీ స్థానంలో కలవడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోలెపల్లి రమేశ్, బషీర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బడ్జెట్‌పై రేపు నిరసనలు

నర్సంపేట : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపుల్లేని నేపథ్యంలో రేపు (శనివారం) నిరసనలు తెలపాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ కోరారు. పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులను, ప్రజలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా బడ్జెట్ రూపొందించిందని విమర్శించారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలపాలని సూచించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ప్రయోజనం సాధించలేకపోయారని విమర్శించారు.

మంద కృష్ణ వ్యాఖ్యలు అర్థరహితం

- కుల సంఘం జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ

దుగ్గొండి : పంబాల కులస్తులపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని పంబాల కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రౌతు హరికృష్ణ అన్నారు. మండలంలోని మందపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పంబాల కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అనిన రంగాల్లో తీవ్ర వెనుకబాటుతనానికి గురవుతున్నారని తెలిపారు. అత్యంత పేదరికంతో అల్లాడుతున్నారని చెప్పారు. పంబాల కులస్తులను ఎస్సీ 'ఏ' కేటగిరీలో చేర్చడాన్ని మంద కృష్ణ జీర్ణించుకోలేకపోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పంబాల కులాన్ని ఎస్సీ 'ఏ' కేటగిరీలో చేర్చడానికి కుట్ర జరిగిందంటూ ప్రభుత్వాన్ని నిందించడం సరికాదన్నారు. మంద కృష్ణ వ్యాఖ్యలను కులాల నడుమ చిచ్చుపెట్టి రాజ్యాంగాన్ని సవరించాలనే బీజేపీ కుట్రలో భాగమని, కృష్ణ పావుగా మారాడానే అనుమానం కలుగుతోందని చెప్పారు. సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం రాజయ్య, నాయకులు గడ్డం మొగిలి, బోడ లింగమూర్తి, మేదరి సురేశ్, దిలీప్, కిరణ్, బోడ రాజయ్య, మేదరి వీరమల్లు, విజయ్, నరేందర్, తిరుపతి, రాజనర్సు, రాజీరు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హరికృష్ణ

మొరం తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

సంగెం : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మొరం తరలిస్తున్న 4 టిప్పర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. టెక్స్‌టైల్ పార్కుకు ఐదు టిప్పర్లు మొరం తీసుకెళ్తుండగా చింతలపల్లి గేట్ వద్ద అడ్డుకున్నట్లు తెలిపారు. కాగా ఒక టిప్పర్ డ్రైవర్ వాహనంతోపాటు తప్పించుకుపోయినట్టు ఎస్సై చెప్పారు. తదుపరి చర్యల కోసం నాలుగు టిప్పర్లను తహసీల్దార్‌కు అప్పగించినట్టు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మొరం తరలించిన క్రమంలో ఒక్కో టిప్పర్‌కు రూ.5 వేల చొప్పున జరిమానా విధించినట్టు తహసీల్దార్ రాజ్ కుమార్ మీడియాకు వెల్లడించారు.

బైక్‌ను ఢీకొట్టిన మొరం టిప్పర్

పోలీసుల నుంచి తప్పించుకుని పోయిన మొరం టిప్పర్ మండలంలోని గవిచర్ల వద్ద గ్రామానికి చెందిన బాషిపాక ప్రవీణ్ అనే వ్యక్తి నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ప్రవీణ్ తీవ్ర గాయల పాలయ్యాడు. అతడిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. టిప్పర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బైక్ చోరీ కేసు నమోదు

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుంపురంలో ద్విచక్ర వాహనం చోరీకి గురి కాగా గురువారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గత నెల 27న రాత్రి బాధితుడు కుసుమ సందీప్ తన ఇంటి ముందు పార్క్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. సుమారు లక్ష రూపాయల విలువైన యునికాన్ టీఎస్24బీ5170 చోరీకి గురైంది.

ఒంటిమామిడిపల్లిలో చోరీ

మామునూరు : ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లిలో చోరీ జరిగింది. వివరాలిలా.. గ్రామానికి చెందిన జైపాల్‌రెడ్డి కుటుంబం బుధవారం ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా అర్ధరాత్రి దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి 2 తులాల బంగారు అభరణాలు, 50 తులాల వెండి, రూ.20వేల నగదు చోరీ చేశారు. గురువారం ఉదయం బాధితులు గుర్తింపు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

చెన్నారావుపేట : చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన కొత్తగూడ మండలంలోని కార్లాయిలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా.. మండలంలోని ముగ్దుంపురం శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇద్దరినీ ఆస్పత్రిలో చేర్చగా కార్లాయికి చెందిన కొట్టం కుమారస్వామి మృతి చెందాడు.

ఫిట్స్‌తో రైతు మృతి

మామునూరు : మొక్కజొన్న పంటకు నీళ్లు కడుతున్న ఓ రైతుకు ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటన గురువారం రాత్రి ఐనవోలు మండలం కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన ప్రకారం.. ఐనవోలుకు చెందిన కత్తుల భిక్షపతి (56) రోజు మాదిరిగానే మొక్కజొన్న పంటకు నీళ్లు కట్టేందుకు వ్యవసాయ బావి వద్దకు బధవారం రాత్రి వెళ్లాడు. నీళ్లు కుడుతుండగా ఆకస్మాత్తుగా ఫిట్స్ వచ్చింది. దీంతో నీటిలో పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం ఉదయం చెలక వద్దకు వెళ్లిన కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం మార్చురీకి తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. కాగా మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పరామర్శ



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్లకు చెందిన వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు చింతం సదానందంను అతడి తల్లి వెంకటలక్ష్మి మృతి చెందిన క్రమంలో మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. తొలుత వెంకటలక్ష్మి మృతదేహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మాజీ జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, మాజీ కమిటీ మార్కెట్ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు సుంకరి శివ, బోడకుంట్ల ప్రకాశ్, పూండ్రు జయపాల్‌రెడ్డి తదితరులున్నారు.

మైలారంలో..

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి సునిత, ఎనగందుల యాకనారాయణ, కోల కమలమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి గురువారం పరామర్శించి నగదు సాయం అందజేశారు. పేద కుటుంబాలకు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య, నాయకులు ఉల్లెంగుల నర్సయ్య, లేతాకుల యాదవరెడ్డి, బండ యాదగిరి, ఉల్లెంగుల యాదగిరి, లేతాకుల రత్నాకర్‌రెడ్డి, చిర్ర శ్రీధర్, లకుపతి, వెంకన్న, యాకూబ్‌రెడ్డి, కోల అనిల్, బోనాసి సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కు..

పర్వతగిరి : వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను అతడి తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందిన క్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ నాయకుడు బొట్ల కనకరాజు గురువారం పరామర్శించారు. తొలుత వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టీపీసీసీ కోఆర్డినేటర్

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగరం 16వ డివిజన్ ధర్మారం ప్రాంతానికి చెందిన కేయు రిటైర్డ్ ప్రొఫెసర్, టీపీసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ గాదె దయాకర్ గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ కులగణన, ఎస్సీల వర్గీకరణ ను శాసన సభలో ఆమోదం పొందేలా చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న దయాకర్